




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల


శనివారం | 6 సెప్టెంబరు 2025 | పేజీలు 8


# విద్యకు బాటసారి.. భావిపౌరులకు ధీశాలి

## గురుపూజోత్సవ వేడుకల్లో కలెక్టర్ వెంకట మురళి, ఎంపి కృష్ణప్రసాద్, ఎమ్మెల్సీ పోతుల, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

సూర్యప్రతినిధి, మేజర్‌న్యూస్

సామాజిక, ఆర్థిక, ప్రాంతీయ అసమానతలన్ని విద్యతోనే రూపుమాపగలమని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గురుపూజోత్సవం విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కాపు కళ్యాణ మండపంలో జరిగింది. జ్యోతి వెలిగించి ఉపాధ్యాయుల దినోత్సవాన్ని కలెక్టర్ ప్రారంభించారు. 33 మంది ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పురస్కారాలతో పాటు సన్మానం చేశారు. ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ పాఠశాలల విద్యార్థినీలు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆలరించాయి. సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. నైపుణ్యం, విద్యావంతులైన ఉపాధ్యాయులు ఉండడంతోనే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయన్నారు.







విద్య జీవన స్థాయిని మార్చేస్తుందన్నారు. వివిధ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలతో విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. సమాజంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి భారత రాష్ట్రపతిగా ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగం అభివృద్ధికి కృషి చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాణ సభలోనూ ఉపాధ్యాయుడైన రాధాకృష్ణన్ రాష్ట్రపతి హొదాలో ఉండి ఆమోదించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి ఉపాధ్యాయులు ముందుకు సాగాలన్నారు. నిరంతరం నేర్చుకునే ఉపాధ్యాయులే విద్యార్థుల జీవితాలను చక్కగా తీర్చిదిద్దగలరని అభివర్ణించారు. ఉపాధ్యాయుల సేవలను ఆయన ప్రత్యేకంగా

మిగతా 6లో



## శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతి దర్శించుకున్న మాజీ మంత్రి శిద్దా

దూండి గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రులలో భాగంగా విజయవాడలోని సితార సెంటర్‌లో 72 అడుగుల శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతిని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు శుక్రవారం దర్శించుకున్నారు. శ్రీ నగరేశ్వరస్వామి, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా దూండి గణేష్ సేవా సమితి అధ్యక్షులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ దంపతులు శిద్దా రాఘవరావును స్వామి వారి తీర్థ ప్రసాదాలతో పాటుగా శేషవస్త్రాలు బహుకరించారు.

మిగతా 6లో



**విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత**

**గురుపూజోత్సవంలో జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ**

**సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బీఎన్, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య**

**ఉత్తమ సేవలందించిన 53 మంది ఉపాధ్యాయులను ఘన సత్కారం**

# గురువు సమాజానికి మార్గదర్శి



ఒంగోలు, మేజర్‌న్యూస్: సమాజానికి దిశా నిర్దేశం చేసేది గురువులేనని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ అన్నారు. విద్యార్థులను ఉన్నత వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత వారిపై ఉందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో జిల్లా విద్యాధికారి ఏ.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి గురుపూజోత్సవములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇతర అతిథులుగా పాల్గొన్న సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్, రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, డిఆర్‌ఓ బి.చిన ఓబులేసులతో కలిసి తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి

మిగతా 6లో

## బీచ్ ఫెస్టివల్‌ను వైభవంగా నిర్వహించాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: బీచ్ ఫెస్టివల్‌ను అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో ఆయన సమీక్ష నిర్వహించారు. దక్షిణ భారత స్థాయిలో బీచ్ క్రీడా పోటీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 26, 27, 28 తేదీలలో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఫెడ్ లైట్ల మధ్య వాలీబాల్, కోకో, బాక్సింగ్, ఫెన్సింగ్ వంటి క్రీడా పోటీలు భారీస్థాయిలో నిర్వహించాలన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగలా జరపాలని ఆయన సూచించారు. సూర్యలంక రామాపురంలో ఈ ఉత్సవాలు జరుగుతాయన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం 100 ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్‌ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా పర్యటకశాఖ అధికారి నాగిరెడ్డి, ఆర్డీవో గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా..

**నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తికి బిజేపీ శ్రేణులు ఘన సన్మానం**

**సెల్స్ కోకన్వీనర్‌గా నియామకంపై అభినందనలు వెల్లువ**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బిజెపి రాష్ట్ర సెల్స్ కోకన్వీనర్‌గా నియమితులైన డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తిని ప్రకాశం జిల్లా శాఖ ఘనంగా సత్కరించింది. ఒంగోలులోని ఇందిరా ప్రియదర్శిని లా కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు భారీ గజమాల వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రంలో ప్రకాశం జిల్లాకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సూర్య కల్యాణ్ చక్రవర్తికి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు.

**కార్యకర్తలకు అండగా ఉంటా: నిడమానూరి సూర్యకల్యాణ్ చక్రవర్తి**

బీజేపీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి

మిగతా 6లో

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# రైతులకు సమృద్ధిగా ఎరువులు: యార్డు ఛైర్మన్



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో రైతులకు అవసరమైన ఎరువులు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని,రైతులు ఎటువంటి ఆందోళన పడవలసిన అవసరం లేదని వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి తెలియజేశారు,శుక్రవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు కావాల్సిన ఎరువులు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఎరువుల కొరత ఉంటుందని ఆందోళనతో కొంతమంది రైతులు అవసరానికి మించి ఎరువులు తీసుకుని నిలువ చేసుకుంటు న్నారని ఇందు మూలంగా ఎరువులు కృత్రిమ కొరత ఏర్పడుతుందన్నారు. ఎరువుల కొరత ఉంటుందనే ఆందోళన విడి అవసరానికి సరిపడా ఎరువులు మాత్రమే తీసుకెళ్లాలని ఆమె రైతులకు విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే ఆనంద బాబు నియోజకవర్గంలో రైతులకు ఎరువులు అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని,ముఖ్యంగా వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘాల ద్వారా ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.సహకార సంఘాలు అందుబాటులో లేని పక్షంలో రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు కావాల్సిన ఎరువులు అందించే విషయంలో వ్యవసాయ అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించినట్లు ఆమె గుర్తు చేశారు.కొందరు కావాలని ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతినే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారని పూర్ణ కుమారి విమర్శించారు.రైతులు ఎటువంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని సాగుకు కావలసిన ఎరువులు అందించే విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె రైతులకు విన్నవించారు.



## సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గురుపూజోత్సవ వేడుకలు శుక్రవారం నిజాంపట్నం పంచాయతీ ఎక్స్ సర్వీస్మన్ కాలనీలో ఎంపీపీ ఎస్ పాఠశాల నందు గ్రామస్తులు మరియు పాఠశాల విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. బాపయ్య, మరియు ఉపాధ్యాయురాలు అపురస్వారాన్ని ఇరువురిని పూలు,దుశ్శాలవాలతో సత్కరి ంచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సిహెచ్. బాపయ్య మాట్లాడు తూ దేశం గర్వించదగిన గొప్ప విద్యావేత్త భారతీయ తత్వాన్ని ప్రపంచానికి చాటిన తత్వవేత్త మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరుతూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ రజిని, గ్రామ పెద్దలు సాంబయ్య, కోటేశ్వరరావు, రాజారత్నం, పాల్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీల బహుకరణ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్:మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని అంగన్ వాడి కేంద్రాలకు నాలుగు కుర్చీల ను బహుకరించారు. శుక్రవారం భట్టిప్రో లు గ్రామ పంచాయితీకి చెందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, యునెస్కో అవార్డు గ్రహీత బొలిశెట్టి.శ్రీనివాసరావు,వాసవిక్లబ్ భట్టిప్రోలు గవ ర్నర్ పులికొండ శ్రీనివాసరావు, ప్రమీలారాణిల ఆఫీషియల్ విజిట్ సేవా కార్యక్రమంలో భాగంగా గవర్నర్ చేతుల మీదుగా కుర్చీలను అంగన్ వాడి ఉపాధ్యాయులకు అందచేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు బూర్లే చంద్రశేఖర్, నంబూరు నాగభూషణరావు,చన్న వెంకట ఉమామహేశ్వర రావు, కూరాళ్ళ రవికుమార్,బూర్లే రామప్రసాదు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.



## రైతులకు యూరియా పంపిణీ

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలంలోని పోటుమేరక ,సింగుపాలెం నల్లూరు పాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ రెవెన్యూ పోలీసు వారి ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు తెలిపారు. ఈ పంపిణీ లో భాగంగా వ్యవసాయ అధికారి మహేష్ మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలకు సొసైటీలకు, జి డి సి ఎం ఎస్ లకు యూరియా ను తెప్పించడం జరుగుతుంది కావున రైతులందరూ యూరియా దొరకదు అన్న అపోహతో ఎక్కువ మోతాదులో తీసుకెళ్లరాదని ప్రతి ఒక్కరూ అవసరం మేరకు మాత్రమే యూరియా తీసుకెళ్లాలని ముఖ్యంగా ఈ ఎరువుల పంపిణీ కేంద్రాల్లో పట్టాదారు పాస్ పుస్తకం, కౌలు రైతు పత్రాన్ని ఆధార్ కార్డు తో సంప్రదించి ఎరువులు తీసుకోవాలని రైతులందరూ ఆందోళన చెందవద్దని అందరికీ ఎరువులు త్వరలో అందుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ఏఈఓ సుమంత్ నవీన్, సాయి సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## 7న వల్లూరమ్మ ఆలయం మూసివేత

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వల్లూరులోని శ్రీ వల్లూరమ్మ దేవస్థానం వల్లూరు ఈ నెల 7వ తేది ఆదివారం భాద్ర పద శు ద్ధ పౌర్ణమి రోజున రాత్రి గం 09-56 నిమిషాలకు చంద్రగ్రహణము ఉన్నది. అందువలన ఆదివారము మధ్యాహ్నం 2గంటల నుండి దేవాలయం నందు దర్శనము నిలిపివేయబడును. తదుపరి తేది 08-09-2025 సోమవారము ఉదయము 6గంటల నుండి దేవాలయం సంప్రోక్షణ కార్యక్రమాలు అనంతరం తదుపరి భక్తులకు దర్శనము అనుమతించబడునని కార్యనిర్వాహణాధికారి బి.రమేష్ తెలిపారు.

## ప్రభుత్వ వైఫల్యంతోనే యూరియా కొరత




రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యంతోనే యూరియా కొరత ఏర్పడిందని ఆంధ్ర ప్రదేశ్ కౌలురైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య ఆరోపించారు. స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో శు క్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్న రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడం దుర దృష్టకరమన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో చూసిన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో లేక రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ప్రభుత్వం యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని చెప్పటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల వద్ద రైతులు ఎరువులు కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. సాధారణంగా రైతులు ఒక ఎకరానికి రెండు యూరియా కట్టలు వేస్తారని పంట పొట్ట దశలో ఉన్న సందర్భంగా యూరియా కొరత ఏర్పడటంతో రైతులు విలవిలలాడిపోతున్నారని అన్నారు. మరో ప్రక్క ప్రభుత్వ వైఫల్యాన్ని ఆసరాగా చేసుకుని యూరియా, ఫెర్టిలైజర్స్ విక్రయించే వ్యాపారులు రూ. 266 రూపాయలకు అమ్మాల్సిన యూరియాను రూ.300 నుంచి రూ.400 రూపాయల వరక బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ పార్టీ నాయకులు జీ.బాలాజీ, పి. నాగాంజనేయులు పాల్గొన్నారు.



## రఫీకి సాహితీ సత్కారం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలలో భాగంగా కృష్ణా జిల్లారచయితల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గురుపూజోత్సవం సంద ర్భ ంగా తర్లుపాడుకు చెందిన ఉపాధ్యాయుడు ఎస్ఎండి రఫీకి విజయవాడ రామ మోహన గ్రంథాలయంలో మం డలి వెం కట కృష్ణారావు శతజయంతి సాహితీ - సత్కారం ను అవ నిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అందజేశారు.



## అవార్డును అందుకున్న రోజారమణి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలంలో వెల్లటూరు పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఓలేటి రోజారమణి శుక్రవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. బాపట్ల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధాన ఉత్సవం బాపట్లలోని అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండ పంలో ఘనంగా నిర్వహించడమైంది.బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమం నందు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్,పోతుల సునీత కలెక్టర్ జె.వెంకట మురళి,డీఈవో ఎస్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఓలేటి రోజా రమణి ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా అవార్డును అందుకున్నారు.

## కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి: సిఐటియు





మార్కాపురం, మేజర్‌న్యూస్: సిఐటియు పట్టణ 12వ మహాసభ స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జరిగింది మహాసభకు కే.సుబ్బరా యుడు, ఎం.లక్ష్మి అధ్యక్ష వర్గం నిర్వహించగా మహాసభకు ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షు లు జివి కొండారెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మహాసభను ప్రారంభించారు. ముం దుగా మహాసభల ప్రారంభ సూచకగా సిఐటి యు జెండాను జి. చెన్నకేశవులు ఎస్.కె నన్నేసా జెండాను ఎగురు వేయటం జరిగింది. మహా సభలో జీవి కొండారెడ్డి మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులకై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులు కాల రాస్తున్నాయి పోరాడి సాధించుకున్న చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొస్తుందని అన్నారు. స్కీం వర్కర్లకు రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26,000 ఇయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు పట్టణ అధ్యక్షు లు కే సుబ్బరాయుడు కార్య దర్శి పి రుబెన్, చెన్నకేశవులు, బి.కాశయ్య, ఎస్ఎం బాషా, ఎం.లక్ష్మి, కే.రేణుక, జి.శార, పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం




గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూ రు నగర పంచాయతీలోని గ్రంథాల య అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విశ్వభారతి హైస్కూల్లో రామిరెడ్డి అధ్యక్షతన గురుపూజోత్సవ కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణానికి చెందిన డాక్టర్ మొగ్గి పిచ్చయ్యను మెమెంటోతో, దుశ్శాలువతో, పూల మాలతో ఘనంగా సత్కరించారు. వీరు హిందీ ఉపాధ్యాయులుగా కొమరోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లీనగరంలో పనిచేస్తున్నారు. వీరు తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఖర్చు చేస్తున్నారు. అంత కాకుండా అత్యాధునిక బోధనా పద్ధతులను ఉపయోగిస్తూ విద్యార్థులకు పాఠాలు సులువుగా అర్థమయ్యే విధంగా బోధిస్తున్నారు. హిందీ విష యపరంగా ప్రభుత్వ పాఠ్యపుస్తక రచయితగా, రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌గా పని చేయుచున్నారు. వీరు చేసిన విశిష్ట సేవలను గుర్తించి గ్రంథా లయ అభివృద్ధి కమిటీ వారు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో రవీంద్రారెడ్డి, గంజి వీరయ్య, స్వరూ పారెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు,ఆదిలక్ష్మి రంగస్వామి రెడ్డి, జయరావు, ఓబులేసు, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం చింతాయ పా లెం రాళ్ళ చెరువు వద్ద ఇరువురు నిరు పేద కుటుం బాల కు 20 కేజీలు బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శు క్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారో గ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మొహిద్దీన్ బేజ్ ,బాల సుబ్రహ్మణ్యం, మాజీ కో ఆప్షన్ సభ్యులు బాషా,షేక్ ఇబ్రహీం,షేక్ బహదూర్ పాల్గొన్నారు.

# మెరుగైన సమాజానికి గురువుల పాత్ర ఎంతో కీలకం : ఆర్ఎం




## ఎస్‌బిఐ రీజనల్ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గురుతరమైందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకాశం జిల్లా రీజనల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు అన్నారు. ఒంగోలులోని బ్యాంక్ రీజనల్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 50 ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎస్బీఐ ఆర్.ఎం వెల్లంకి శ్రీనివాసరావు, జిల్లా విద్యా శాఖాధికారి ఏ.కిరణ్‌కుమార్, ఉపవిద్యాశాఖాధికారి డి.చంద్ర మౌళీశర్వరావు, రీజనల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్లు వేదం రాజేష్ బాబు, హారతి, రవికుమార్, హెచ్ఆర్ మేనేజర్ జె.ఎన్.వి.ఎస్.నళినీకాంత్, కె.జానకిరామయ్య, ఎస్బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ డిప్యూటీ రీజనల్ సెక్రటరీ వేమజాల శ్రీనివాసరావు, ఎస్బీఐఓఏ జోనల్ సెక్రటరీ సీహెచ్ శ్రీనివాసరావు, ఒంగోలు, టంగుటూరు ఏంఈఓలు టి.కిషోర్‌బాబు, తన్నీరు బాలాజీ, ఉపా ధ్యాయులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.ఎం. వెల్లంకి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మన మార్గనిర్దేశకులన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తు మార్గ నిర్దేశకులను తయారు చేసే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. నేటి సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచు కోవాలన్నారు. ప్రతి ఏటా ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఉపాధ్యాయులను సన్మానిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ధన్యవాదాలు తెలిపారు.

## జార్జి కళాశాలలో గురుపూజోత్సవం




మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. కళాశాల వివిధ విభగాల్లో టీచర్స్ డే వేడుకలు స్టూడెంట్స్ సంతోషంతో నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ని ఈ సంధ్బంగా స్మరించుకుంటూ టీచర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల టెక్నికల్ అడ్వైజర్ మాజీ మంత్రి వర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధ్బంగా వారు తమ సందేశములో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచి, క్రమశిక్షణలో నడిపించి, జీవితాన్ని ఇచ్చేవాడు గురువు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, డాక్టర్ ఈశ్వర రావ్, ఎన్ఎస్-ఎస్పి ఓ.సురేష్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనంతయ్యకు వాసవి క్లబ్ ఘన సత్కారం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కేసి గుప్తా జయంతి వారోత్సవాలలో భాగంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంతనూతలపాడు వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సంతనూతలపాడులోని ఏపీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ కోడెల అనంతయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శి వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావు పర్యవేక్షించారు. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు గుప్తా జయంతి వారోత్సవాలలో భాగంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్టు విఎన్.ప్రసాద్ రావు పేర్కొన్నారు. వాసవి క్లబ్బులు అభ్యున్నతకు గుప్తా విశిష్ట సేవలు అందించారని ప్రసాద్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, వాసవి క్లబ్ కార్యదర్శి వేమూరి ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు జి.బద్రీ నారాయణ, వాసవి మహిళా క్లబ్ సెక్రెటరీ శిఘాకొల్లి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తి సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: అణగారిన కులాల ఐక్యవేదిక (జె.ఏ.సి) ఆధ్వర్యంలో సంతనూతల పాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలుసు కొని వారి దృష్టికి చీమకుర్తి మండలం, పట్టణం లోని పలు సమస్యలపై వినతి పత్రం అంద జేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ పేద ప్రజలకు నివాస స్థలాలు మంజూరు గురించి, రామతీర్థం జలాశయం నుండి చీమకుర్తి ప్రజలకు ఇంటింటికి త్రాగునీరు పథకం తొందరగా పూర్తి చేయాలని, బిసి బాలుర, బాలిక హాస్టల్ విద్యార్థులకు శాశ్వత భవనలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పట్టణంలో పబ్లిక్‌పార్క్‌ను ఏర్పాటు చేయాలని, గిరిజనసంక్షేమ గురుకుల పాఠశాలకు శాశ్వత ఉపాధ్యాయులను, సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు, షేక్ ఖాదర్‌బాషా, నూతన జేఏసీ అధ్యక్షులు బండ్ల కొండలరావు, ఉపాధ్యక్షులు దగ్గు సిద్దయ్య, కార్యదర్శి షేక్ జంషీర్, అత్యాల దావీదు, కోశాధికారి పాలపర్తి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కోటేశ్వరరావుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: అల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు లచ్చి కోటేశ్వరరావుకు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు లభించింది. బాపట్లలోని అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపంలో బాపట్లజిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ పోతుల సునీత, కలెక్టర్ వెంకట మురళి, డీఈవో ఎస్ పురుషోత్తం, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ పాలెం మండలం అల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు లచ్చి కోటేశ్వరరావు, ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా అవార్డును ఘనంగా అందుకున్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కారుణ్యమూర్తి మహాప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పుట్టినరోజు (మీలాద్ ఉన్ నబి) వేడుకలు శుక్రవారం మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు మార్కాపురం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మార్కాపురం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులకు, అనాధాశ్రమంలోని అనాథ వాళ్లకి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మార్కాపురం అధ్యక్షులు మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్, గౌరవాధ్యక్షులు షేక్ తాజ్ హుస్సేన్, ఖాసిం బాషా, తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు మొగల్ షాకీర్ హుస్సేన్ బేగ్, నియోజకవర్గ ఇన్చార్జి షేక్ మునవర్, ఉపాధ్యక్షులు షేక్ కబీర్, షేక్ నాసర్, సెక్రటరీ సిలార్, అజ్మతుల్లా, జాకీర్, జాఫర్, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## నింగికెగిసిన కళామతల్లి బిడ్డ యదాల కాశీరాజు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని సంతమాగులూరు గ్రామంలో సుమారు 30సంవత్సరాల పాటు లస్కర్‌గా ప్రజలకు సుపరిచితంగా ఉన్న యదాల కాశి రాజు శుక్రవారం మృతి చెందినట్లు సీనియర్ కళాకారులు ఉమ్మడి ప్రకాశం మాజీ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్యక్షులు బలపనూరి కృష్ణారెడ్డి తెలిపారు ప్రస్తుత పల్నాడు జిల్లా వినుకొండలో జన్మించినప్పటికీ ఉద్యోగరీత్యా మండలంలోని ప్రజలకు సుపరిచితుడుగా ఉంటూ సత్య హరిచంద్ర బ్రహ్మంగారి నాటకం బభ్రువాహన యూదుల రాజు లక్ష్మీ తిరుపతమ్మ తల్లి నాటకాలలో ఎన్నో ముఖ్యపాత్రలో పోషించి ప్రజలను ఆకట్టుకున్న ఘనత కాశీ రాజుకు చెందిందని వెంకట కృష్ణారెడ్డి గ్రామానికి చెందిన పలువురు పెద్దలు తెలిపారు

## ఘనంగా అంగన్వాడి కేంద్రాల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు అన్ని అంగన్వాడి కేంద్రాల్లో సూపర్వైజర్ రమా దేవి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అంగన్వాడి కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాధా కృష్ణన్ సేవలను, జీవిత విశేషాలను వివరించారు.కార్యక్రమంలో తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన శుభ సందర్భంగా టీచర్స్ డే సెలబ్రేషన్స్ పట్టణంలోని విందు భోజనం హోటల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణములోని ప్రముఖ విద్యా సంస్థల సెయింట్ థెరిస్సా మేరీస్ కరస్పాండెంట్ నోబుల్ చరియన్ లిజీని అపెక్స్ స్కూల్ కరస్పాండెంట్ శివకోటి రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్ పూర్వ అధ్యక్షులు పల్లపు సుబ్బయ్య, తమ్మన ఆంజనేయులు, పబ్బిశెట్టి జనార్దన్ మరియు మిరియాల కృష్ణమూర్తి, గోపి, విజయ్, కిషోర్, అజయ్, సతీష్, బదిరీ, సురేష్, రాంప్రసాద్, కోడూరి కిషోర్, ప్రసాద్ మరియు క్లబ్ కార్యదర్శి లక్ష్మణస్వామి కోశాధికారి, పి. నందకుమార్ పాల్గొనినారు. క్లబ్ అధ్యక్షులు పార్థసారథి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

సూర్య
www.suryaa.com





## గణనాథుని సేవలో ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కంకట పాలెం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి స్వామివారికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రావిపూడి నాగమల్లేశ్వరరావు, నక్కల వీర రాఘవయ్య, యార్లగడ్డ వెంకట సుబ్బారావు, వందనం, గోపి, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మహిళలతో కలసి ఉచిత బస్సులో ఎమ్మెల్యే బిఎన్ ప్రయాణం

ఒంగోలు, మేజర్‌న్యూస్: శుక్రవారం సాయంత్రం 5.30 నిముషాలకు ఒంగోలులో ఆర్టీసి బస్టాండ్ నుండి మంగమూరు, కామేపల్లివారి పాలెం, ఎస్.ఎన్.పాడు,



పి.గుడిపాడు, బోడపాలెం గ్రామాల మీదగా ఏలూరివారి పాలెం గ్రామం వరకు సంతనూతలపాడు నియోజకవర్గ శాసన సభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్, ఒంగోలు ఆర్టీసి ఆర్యం ఇద్దరు కలసి మహిళలతో బస్సులో ప్రయాణిస్తారు.



## డిఎస్సీ టాపర్స్‌ను అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన టీచర్స్ రిక్రూట్ మెంట్ ఫలితాలలో కనిగిరి టీచర్స్ అకాడమీ మంచి ఫలితాలు సాధించింది. డిఎస్సీలో ప్రతిభ కనబరచి ర్యాంకులు సాధించిన అభ్యర్థులను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తన కార్యాలయంలో శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ ఫలితాలలో 400 మందికి పైగా ఉద్యోగాలు సాదించబోతున్నట్లు టీచర్స్ అకాడమీ యాజమాన్యం ఎమ్మెల్యేకు తెలియజేశారు. జిల్లా ఫస్ట్ ర్యాంకులు సాధించిన వారిలో గాలి లావణ్య, ఇవి హర్షిత, యంవి కృష్ణారెడ్డి, పిగిలి కవిత, బండారు కళ్యాణి ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ అకాడమీ గౌరవ సలహాదారు పి.మాల్యాద్రి రెడ్డి, అధ్యాపకులు కోటిరెడ్డి, నాగేశ్వరావు, కిషోర్ తదితరులు ఉన్నారు.





# సమాజాభివృద్ధిలో గురువులు మార్గదర్శకులు: ఎమ్మెల్యే ఉగ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సమాజం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే గురువృత్తి నిర్వహించే ఉపాధ్యాయులు మార్గదర్శకులు అని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం భారత మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండలంలోని సి.నాగులవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే, నాయకులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.డేవిడ్ అధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత గురువులదే ముఖ్యస్థానం అని సమాజంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నతస్థాయిలో రాణించేలా కృషిచేస్తున్న ఉపాధ్యాయులకు సమాజంలో అత్యంత గౌరవస్థానం ఉంటుందని దేశాభివృద్ధి, సమాజాభివృద్ధిలో గురువులపాత్ర కీలకమని దేశానికి మార్గానిర్దేశకులు ఉపాధ్యాయులు అని తెలిపి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి చింతపూడు పంచాయితీ అభివృద్ధికి చేయూతనిస్తున్న జివిఆర్ ట్రస్టు నిర్వాహకులు గుంటిమడుగు శ్రీనివాసవర్మ దాతృత్వం ఆదర్శనీయమని స్వంతఖర్చుతో బాలుర వసతిగృహం నిర్మించి విద్యాభివృద్ధికి శ్రీనివాసవర్మ కృషి అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసవర్మ మాట్లాడుతూ విశ్వసనీయతకు ఇచ్చినమాటను నెరవేర్చి పాఠశాల అభివృద్ధి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే ఉగ్రన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలువుతున్నట్లు అదేవిధంగా పాఠశాలలో క్రీడామైదానం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆర్టీసీబస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం సి.నాగులవరం హైస్కూలు పరిధిలో పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి,పాఠశాల అభివృద్ధి,విద్యాభివృద్ధి ప్రధాత గుంటిమడుగు శ్రీనివాసవర్మను పాఠశాల తరపున ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఎంఇఓ ఆర్.కొండారెడ్డి, జివిఆర్ ట్రస్టు చైర్మన్ జి.శ్రీనివాసవర్మ, ప్రధానోపాధ్యాయుడు బి.డేవిడ్,షీప్ సొసైటీ చైర్మన్ తోడేటిగోపి, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు ఎన్.సి.మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, ఏ.రామకృష్ణంరాజు, పి.రవికుమార్, కొండూరురవి, హస్తి వీరాంజనేయులు, పి.గురుకృష్ణ, ప్రసాద్,బండారు వెంకటరమణ,పలువురు ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి కొండంత భరోసా సీఎం సహాయనిధి

బాపట్ల, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల ఆరోగ్యానికి కొండంత అండగా నిలుస్తుందని బాపట్ల ఎమ్మెల్యే వేగేసేన నరేంద్ర వర్మ రాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 26 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం సీయం సహాయ నిధి నుండి రూ.16,84,405లు విలువ గల చెక్కుల ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు ఆలోచన విధానలు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. కూటమి




ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని, అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపిని వీడి 41కుటుంబాలు టిడిపిలో చేరిక






సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చింతపూడు, చెన్నపునాయనిపల్లె గ్రామాలకు చెందిన 41కుటుంబాలు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో శుక్రవారం వైసిపి నుండి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా చింతపూడు సర్పంచ్ ముప్పాళ్ల సరోజనమ్మ కుమారుడు వసంతకుమార్ సహా 25 కుటుంబాలు, చెన్నపునాయునిపల్లె గ్రామానికి చెందిన 16కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిడిపిలో చేరినవారికి పార్టీకండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరినవారిలో చింతపూడు సర్పంచ్ ముప్పాళ్ల సరోజనమ్మ కుమారుడు వసంతకుమార్, వివేక్, అల్లిపేరా, పెదఖాసిం, మౌలాలి, చినఖాసిం, కృపానందం, రాజేంద్ర, సుందరం, రత్నం, సలోమిరాజు, యోబు, గురవయ్య, లక్ష్మీనారాయణ, రాజేష్, ఏలీయా, జైమేష్, అంజి, దానియేలు, దేవసహాయం అదేవిధంగా చెన్నపునాయునిపల్లె గ్రామానికి చెందిన షేక్ రజాక్, ఖాదర్ వళి,పెదఖాజావలి, డిల్లు, చినఖాజావలి, మీరాసాహెబ్, మౌలాలి, ఏడుకొండలు, తిరపతయ్య, కుమార్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, బి.వెంగ య్య, మన్నేపల్లి శ్రీనివాసులు, తొడిటి పెదఅల్లూరయ్య, యన్.సి.మాలకొండయ్య, గుంటిమడుగు శ్రీనివాసవర్మ, బొబ్బూరి రమేష్, తోడేటి గోపి,చెరుకుపల్లె వెంకటరెడ్డి, పి.గురు కృష్ణ, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. మండల దేవాదాయ శాఖ ఆలయ కార్య నిర్వహణ అధికారి పి.రవివర్మ ఆధ్వర్యంలో టి.భాగ్యలక్ష్మి, బి.మల్లేశ్వరి, ఎన్.లక్ష్మణ స్వామి, వైవి రామారావు, బి.గిరి కుమారి, కె.నరసింహమూర్తి, పి.పిచ్చమ్మ,



పి.సుబ్రహ్మణ్య రాజు దేవాలయ కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్ పాల్గొన్నారు.

## ఉత్తమ టీచర్ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జె.భారతి, వై.వి.సుబ్బారావు, జి.వెంకటేశ్వర్లు శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాకలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా సంయుక్తకలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ చేతులమీదుగా ఎమ్మెల్యే బి.యన్, విజయకుమార్, రాష్ట్ర మారిటైమ్ చైర్మన్ దామచర్ల సత్య, జిల్లా రెవెన్యూ అధికారి చినఓబులేసు ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో ఉత్తమ



ఉపాధ్యాయ అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా మండలానికి ఏపీటీఎఫ్, యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు,అభిమానులు ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు గ్రహీతలు జె.భారతి, వై.వి.సుబ్బారావు, జి.వెంకటేశ్వర్లుకు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం



పంగులూరు, మేజర్ న్యూస్: విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దడం ఒక గురువు వల్లే సాధ్యమని, విలువలతో కూడిన విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని పంగులూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి వీరనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు వారి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం సోమేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు బత్తుల వీరనారాయణ, కార్యదర్శి రాయిని రామారావు, ట్రెజరర్ కాలే షావలి రోటరీ క్లబ్ సభ్యులతో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు బత్తుల వీరనారాయణ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాన్ని వెలికి తీసి, క్రమశిక్షణ, సంస్కారం తో మంచి పౌరులుగా తీర్చిదిద్దేటం ఒక గురువు వల్లే సాధ్యమవుతుందని అన్నారు. రోటరీ క్లబ్ కార్యదర్శి రాయిని రామారావు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత కోసం నిరంతరం పాటుపడే వాళ్లే ఉత్తమ ఉపాధ్యాయులు అని అన్నారు. వడ్డవల్లి వీరనారాయణ మాట్లాడుతూ అజిత్ కుమార్ చార్ట్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చందలూరు ఉన్నత పాఠశాలలో 20 లక్షల వ్యయంతో లైబ్రరీని ఏర్పాటు చేశారని అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని అజిత్ కుమార్ ట్రస్ట్ చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ అన్నారు. అనంతరం డీఎస్సీలో ఉత్తీర్ణత పొందిన పంగులూరు పాటిబండ్ల. భవాని, ఆర్.భావభవతి, ఆర్ శిరీష లను ఘనంగా సన్మానించారు. వారు ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడానికి చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. అనంతరం టాలెంట్‌టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు వారు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లలో పదవ తరగతి చందలూరు కె.వంశీకృష్ణ, సిహెచ్ శ్రీ రిషికు మారుతి, వి. గీత చరణ్, పంగులూరు ఎన్ అల్పిత. 9వ తరగతి విజేతలు కొండమూరు ఎన్. జాకబ్, సిహెచ్. పవన్ గోపి, బూదవాడ ఎన్.ఎష్మిక్. 8వ తరగతి బూదవాడ జి. హరిణి, రేనింగవరం మమతారెడ్డి ఏ వెంకటేశ్వర రెడ్డి. ఏడవ తరగతి కోటపాడు పి.నికిత, కొండమూరు వి లక్ష్మీ సాయి చందలూరు ఎం కార్తీక్, ఆరవ తరగతి చందలూరు సిహెచ్ శ్రీదివ్య, బుధవాడ హర్షిత, చందలూరు కె.హెప్సిబా, కోటపాడు కె.వైష్ణవి విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంగులూరు హెచ్ఎం సోమేపల్లి శ్రీనివాసరావు, కోటపాడు హెచ్.ఎం. వేణు, సి.హెచ్. లక్ష్మీనారాయణ, పోతిన ప్రసాదు, తాటి సుబ్బారావు, గరిమిడి జగన్మోహన్‌రావు, గుర్రం ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దర్శి కృషి విజ్ఞాన కేంద్రానికి ద్వితీయ పురస్కారం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్టణం లోని కృషి విజ్ఞాన కేంద్రం వారికి ద్వితీయ పురస్కారంగా ఎంపికైనట్లు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి. రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా డా. జి.రమేష్ గారు మాట్లాడుతూ భారతీయ పరిశోధన మండలి, వ్యవసాయ సాంకేతిక అను ప్రయోగ సంస్థ అటారి జోన్-10, హైదరాబాద్ తరపున 2024- 25 సంవత్సరానికి గాను, అటారి జోన్ -10 జోన్లో గల ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి తెలంగాణ రాష్ట్రాల్లో గల 72 కృషి విజ్ఞాన కేంద్రాలలో దర్శి కృషి విజ్ఞాన కేంద్రం వారి కి ద్వితీయ పురస్కారం లభించడం జరిగింది. ఈ ద్వితీయ పురస్కారం గత సంవత్సరం కృషి విజ్ఞాన కేంద్రం దర్శి వారు చేపట్టిన క్షేత్రస్థాయి పరిశీలనలు, ప్రథమ శ్రేణి పరిశీలనలు, క్షేత్రస్థాయి పరిశోధనల పరిశీలనలు, రైతు శిక్షణ కార్యక్రమాలు, భూసార పరీక్షలు, సామూహిక ప్రథమ ప్రథమ శ్రేణి పరిశీలనలు, విత్తనము తయారు చేసి రైతులకు ఇవ్వడం, నారు మొక్కలు పెంచి రైతులకు ఇవ్వడంలోనూ, భూసారం పెంచే పద్ధతులు మొదలగు అంశాల పైన దర్శి కృషి విజ్ఞాన కేంద్రం వారికి ద్వితీయ పురస్కారం లభించింది. ఈనెల 2 వ తేదీ నుంచి 4 వ తేదీ వరకు తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో అటారి జోన్ -10 క్రింద ఉన్న 72 కృషి విజ్ఞాన కేంద్రాలలో దర్శి కృషి విజ్ఞాన కేంద్రం వారికి ద్వితీయ స్థానం లభించడం చాలా సంతోషంగా ఉందని ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్ తెలిపారు. వైస్ ఛాన్సర్ డాక్టర్ భారతి, అటారి డైరెక్టర్ డాక్టర్ షేక్ మీరా, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డా.జి.శివ నారాయణ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోవడం జరిగింది. ఈ పురస్కారం రావడానికి కృషి చేసిన డాక్టర్ జి.శివ నారాయణ విస్తరణ సంచాలకులు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ దుర్గాప్రసాద్‌కి అలాగే కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బందికి అందరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధ్యాయులను సన్మానించిన లయన్స్ క్లబ్ బృందం







ఒంగోలు, మేజర్‌న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఆధ్వర్యంలో నగరంలోని కొత్తపట్నం రోడ్డులో ది రిటైల్ మర్చంట్స్ అసోసియేషన్‌లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 30మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె. వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. గతంలో ఉపాధ్యాయునిగా కొనసాగిన కమిషనర్ వెంకటేశ్వరరావుకు ముందుగా ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు అధ్యక్షులు లయన్ వలేటి రవీంద్ర, విష్ణువర్ధన్, అద్దంకి శ్రీనివాస్, ప్రసన్నల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అద్దంకి శ్రీనివాసరావు, కోశాధికారి ప్రసన్న కుమార్, లయన్ విష్ణు వర్ధన్, ట్రినిటీ హైస్కూల్ అధినేత లయన్ సురేష్, ఉపాధ్యాయులు వారి విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతకు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శం

## శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రపంచ ప్రఖ్యాత తత్త్వ శాస్త్రవేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తితో విద్యార్థులు జీవితంలో ఘన విజయాలను సాధించేందుకు ముందుకు రావాలని సి ఎస్ ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస రావు పేర్కొన్నారు. శుక్రవారం శర్మ కళాశాలలో ఏర్పాటైన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించి భారత దేశానికి రాష్ట్రపతిగా విశిష్ట సేవలు అందించారని వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావుతో పాటు అధ్యాపకులను అధ్యాపకేతర సిబ్బందిని ఘనంగా సత్కరించారు, విద్యార్థులు నృత్యాలతో ఆకట్టుకున్నారు. శర్మ కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ గాయత్రి సంచాలకత్వం వహిం చారు.

# మహాసభల విస్తృత ప్రచారం




దర్శి, మేజర్‌న్యూస్: దరిశిలో జరుగుతున్న సిఐటియు 13వ ప్రకాశం జిల్లా మహాసభల ప్రచారాన్ని విస్తృతంగా ఉద్యోగ, కార్మికులలోకి తీసుకుపోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు పిలుపునిచ్చారు. దరిశిలో సిఐటియు మండల కన్వీనర్ ఉప్పు నారాయణ అధ్యక్షన జరిగిన జిల్లా మహాసభల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దరిశి పట్టణంలో మెదటిసారిగా సిఐటియు జిల్లా మహాసభలు జరుగుతున్నాయని నియోజక వర్గం లోని అన్ని గ్రామాలలోని ప్రజల వద్దకు ప్రచారం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు మాట్లాడుతూ దొనకొండ, కురిచేడు, ముళ్ళమూరు,తాళ్ళూరు మండల సిఐటియు కన్వీనర్స్ చిరుపల్లి అంజయ్య, విజయరాణి, బోడపాటి హనుమంతరావు, పంటా ఏడుకొండలు, వెంకట రమణ ప్రసంగించారు. అంగన్ వాడీ, ఆశా, ఎల్ఐసి ఏజెంట్స్, మధ్యాహ్న భోజనం, సివిల్ సప్లై ముఠా, వి ఆర్ ఏ, పంచాయితీ , గ్రీన్ అంభాసిడర్స్ , బిల్డింగ్ , ఆటో రంగాల కార్మికులు , మహిళ సంఘ నాయకులు అలూరి ఇస్మాయిల్ ,ఇత్తడి కోటయ్య, యోహాషువా, ఆర్. రామ్ కోటిరెడ్డి, పార్వతి , నరసమ్మ, ఆదిలక్ష్మీ, గుడిమెట్ల అదాం, రంగమ్మ, గంగయ్య తదితర కార్మికులు పాల్గొని మహాసభలు జయప్రదంగా నిర్వహించాలని తీర్మాణం చేశారు.

# యూరియా కొరతతో కూటమి ప్రభుత్వం రైతులను వేధిస్తుంది: కోన రఘుపతి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల వైఎస్‌ఆర్సిపి పార్టీ కార్యాలయంలో యూరియా కొరతపై నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం వైఎస్‌ఆర్సిపి సమన్వయకర్త మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, బాపట్ల జిల్లా వైఎస్‌ఆర్సిపి ఇన్చార్జి మాజీ మంత్రి మెరుగు నాగార్జున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోన రఘుపతి మాట్లాడుతూ రైతులకు పెద్దపీట వేసిన ప్రభుత్వం వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వం అని గుర్తుచేశారు. రైతు దేశానికి వెన్నెముక లాంటివాడని నమ్మిన ఏకైక నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.ఎరువులు, పురుగుమందుల సబ్సిడీలు విషయంలోనే నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ద్రోహం చేస్తున్నాయన్నారు. గిట్టుబాటు ధర విషయంలోనూ రైతు భరోసా కేంద్రాలను స్థాపించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమన్నారు. సీజన సమయంలో సరైన సమయానికి ఎరువులు అందక రైతులను కష్టాలు పాలు చేస్తుందని ఈ కూటమి ప్రభుత్వం ఇలాంటి విషయంపై చర్య ఎందుకు తీసుకోదని ఈ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు వైఎస్‌ఆర్సిపి ఎప్పుడు రైతులకి అండగా ఉంటుందని యూరియా కొరత విషయంపై ఎంత దూరమైనా సరే పోరాడతామని ఈ విషయంపై వ్యవసాయ శాఖ మంత్రి స్పందించి యూరియా కొరత లేకుండా రైతులకు సరైన సమయానికి అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల తొమ్మిదో తారీఖున రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్డిఓ ఆఫీసులను కలిసి వినతి పత్రాలు అందజేసి యూరియా పై కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ ఓ

కొనకనమిట్ల, మేజర్ న్యూస్:గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు శుక్రవారం తనిఖీ నిర్వహించారు. వివిధ రికార్డులను నిశితంగా పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కలిగించాలని సిబ్బందికి సూచించారు. జ్వర పీడితులతో మాట్లాడారు. పెదారికట్ల, సిద్దవరం గ్రామాలలోని హెల్త్ క్లినిక్లను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి వివిధ సూచనలు చేశారు. వీరితోపాటు వైద్యాధికారి ఎస్పీ బాలయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ జి కృష్ణ,హెచ్ఇఓ నారాయణరెడ్డి, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు,ఏఎన్ఎం, ఆశాలు ఉన్నారు.

## 7న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు న్యాయవాదులతో విచారణ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రకాశం, బాపట్ల, నెల్లూరు, తిరుపతి జిల్లాల అట్రాసిటీ బాధితులతో న్యాయవాదుల విచారణ కార్యక్రమం 7వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఎల్‌బిజి భవనం నందు నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురామ్, జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాఘవులు, వి.మోజేష్ తెలియజేశారు. దళిత గిరిజనులపై దుర్మార్గమైన దాడులు హత్యలు అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోతాయి. 41 సిఆర్ పి సి పేరుతో స్టేషన్ బెయిలు ఇవ్వడం మరి కొన్ని కేసుల్లో అయితే పోలీసులే ముద్దాయిలుగా ఉన్నారు. హత్యలు జరిగిన చోట కనీసం రెవెన్యూ వారికి సమాచారం ఇవ్వకుండా పంచనామాలు నిర్వహించి సంతకాలు పెట్టిస్తున్నారు. జాతీయ నేర నమోదు బ్యూరో రిపోర్ట్ ప్రకారం రోజుకి 77 కేసులు 80 హత్యలు నమోదు అవుతున్నాయని గతం కంటే 28 శాతం కేసులు పెరిగాయని తెలియజేస్తున్నారు. అయితే ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు నమోదయిన తర్వాత బాధితులకు చట్టాలపై చట్టంలోని సెక్షన్లపై అవగాహన లేకపోవడం వలన కేసులు మధ్యలోనే ఏమైపోతున్నాయో అనే ఆందోళన ఎక్కువగా కనిపిస్తా ఉంది. బాధితులుగా న్యాయవాదులతో మీ కేసు పూర్వాపరాలు చూసిన తర్వాత వారు మీకు సరైనటువంటి సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని జిల్లాలోని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు తెలియజేయడం జరుగుతోందన్నారు.

## రాధికకు డాక్టరేట్ అవార్డు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడు కు చెందిన గ్రంథే కృష్ణమూర్తి, రమాదేవి కుమార్తె రాధిక హైదరాబాదులో గీతం యూనివర్సిటీ ప్రాంగణంలో చైర్మన్ వైజాగ్ ఎం.భరత్ నుండి డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. భౌతికశాస్త్రంలో రాధిక విశేష ప్రతిభను కనపరిచారు. సంతనూతలపాడు కేంద్రానికి చెందిన జి.రాధిక హైదరాబాదు లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ప్రొఫెసర్ బాలాజీరావు, డాక్టర్ పి.మిస్బక్ స్వరూప్ రాజు పర్యవేక్షణలో రాధిక పిహెచ్‌డి పూర్తి చేశారు. రాధిక సంతనూతలపాడు హైస్కూల్లో పదవ తరగతి వరకు, స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు, తదుపరి ఒంగోలు ఎస్ఎస్ఎన్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. ఎంఎస్‌సి ఎంఫిల్ రాధిక విద్యాభ్యాసం చేశారు. రాధిక భర్త పాదర్తి శ్రీనివాసులు చార్టెడ్ అకౌంటెంట్ రాధికకు ఒక కుమార్తె ఒక కుమారుడు కలరు. సంతనూతలపాడుకు చెందిన గ్రంథే రాధిక డాక్టరేట్ అవార్డు సాధించడం పట్ల పలువురు సంతనూతలపాడు ప్రజలు, మహిళలు, ఆనందోత్సవాలను వ్యక్తం చేస్తున్నారు.

## పామూరు టిడిపి మండల అధ్యక్షుడిగా బొల్లా నరసింహారావు

### ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులు

### రాష్ట్ర నాయకత్వం ఆదేశాలు



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు టిడిపి మండల అధ్యక్షుడిగా బొల్లా నరసింహారావును నియమించినట్లు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం రాత్రి అధికారికంగా వెల్లడించారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులు, రాష్ట్ర నాయకత్వం ఆదేశాలు మేరకు ఈ నియామకం ఖరారైనట్లు సమాచారం. నూతన నియామకంతో టిడిపి కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులను మరింత బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయం దోహదం చేస్తుందని నేతలు అభిప్రాయపడుతున్నారు. బొల్లా నరసింహారావు నియామ కాన్ని నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యకు బాటసారి.. భావిపౌరులకు ధీశాలి

మొదటి పేజీ తరువాయి ప్రశంసించారు. ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

**ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు: ఎంపి కృష్ణప్రసాద్**

విద్యార్థుల బంగారు భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రుల కంటే అహర్నిశలు కృషి చేసే వ్యక్తులే ఉపాధ్యాయుల న్నారు. అలాంటి విద్యారంగానికి విలువ తెచ్చిన గొప్ప వ్యక్తిగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాష్ట్రపతిగా ఎదిగిన అలాంటి గొప్ప ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ తెలుగుజాతి వాడని వివరించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని చూసి వారి భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనన్నారు. విద్యార్థుల కొరకు విభిన్న పాత్రలతో చివరి బెంచీలో ఉన్న వారిని సైతం ప్రయోజకులనుగా చేయగల సత్తా ఉపాధ్యాయులకే ఉందన్నారు. నా తల్లిదండ్రులు ఇరువురు ఉపాధ్యాయులు కావడంతో ఐపీఎస్ అధికారిగా ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం లభించిందని తన జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. ఎంపీ ల్యాడ్స్ నుండి ఒక్కొక్క పాఠశాలకు రూ.10 లక్షలు వెచ్చించి, పది పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రతి మండలంలో ఒక్కొక్కటి ఉండేలా నిర్మిస్తామని ఎంపీ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మరిన్ని విషయాలు విద్యార్థులు తెలుసుకునేలా అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**సమాజాన్ని నిర్మించేది ఉపాధ్యాయులే: ఎమ్మెల్సీ సునీత**

నవ సమాజాన్ని నిర్మించే నిర్మాతలు ఉపాధ్యాయులేనని శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత తెలిపారు. దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన సంఘసంస్కర్తలైన మహనీయులను తీర్చిదిద్దిన వారు ఉపాధ్యాయులేనన్నారు. ఆంగ్లవిద్యతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆ దిశగా విద్యా బోధన చేయాలన్నారు. అమ్మకు వందనం అంటూ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. పాఠశాలలను తమ సొంత ఇల్లుగా భావించి విద్యార్థులను తీర్చిదిద్దే దేవాలయాలుగా మారుస్తున్నది ఉపాధ్యాయులేనన్నారు.

**విద్యార్థులను సన్మార్గంలో నిలిపేది గురువులే: ఎమ్మెల్యే నరేంద్రవర్మ**

పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు ప్రయోజకులను చేసే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులదేనని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. వినూత్నమైన ఆలోచనలతో విద్యాబుద్ధులు అందించి దేశానికి సంపదను కూర్చేది ఉపాధ్యాయులేనన్నారు. రాష్ట్రపతిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని, నేటి విద్యార్థులకు ఆదర్శప్రాయుడన్నారు. దేశ భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. చిన్నపిల్లలకు క్రమ శిక్షణ, పట్టుదల, నిజాయితీ, సామాజిక స్పృహ వంటి అంశాలపై అవగాహన కల్పించి మంచి పౌరులనుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సజ్జా హేమలత, బుడా చైర్మన్ సలగాల రాజశేఖర్‌బాబు, డిఈవో పురుషోత్తం, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, ఆర్డిఓ పి.గ్లోరియా, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## గురువు సమాజానికి మార్గదర్శి






మొదటి పేజీ తరువాయి వారు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విలువలు కలిగిన భావిపౌ రులను తయారు చేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. ఉపాధ్యాయునిగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పని చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఏటా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజ గతిని మార్చేందుకు విద్యే సరైన ఆయుధమన్నారు. గొప్ప మేధావిగా అంబేద్కర్ ఎదగడంలోనూ, గొప్ప పోరాట యోధునిగా అలెగ్జాండర్ నిలవడంలోనూ వారి గురువుల పాత్ర ఎంతో ఉందన్నారు. తన తండ్రి బి.ఎస్.దానం కూడా లెక్చరర్‌గా పనిచేశారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన 53 మంది ఉపాధ్యాయులను అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



## కార్యకర్తలకు అండగా ఉంటా

మొదటి పేజీ తరువాయి నిడమానూరి సూర్యకల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సెల్స్ కోకన్వీనర్‌గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు పీవిఎన్ మాధవ్‌కు, సంఘటన్ మంత్రి మధుకర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సెల్స్ కోకన్వీనర్ పదవి పెద్ద బాధ్యత అని, దాన్ని సక్రమంగా నిర్వర్తించేందుక అందరినీ కలుపుకునిపోతూ పని చేస్తానని అన్నారు. ఈ పదవితో బాధ్యత మరింత పెరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. బీజేపీ కార్యకర్తలు తనకు కుటుంబసభ్యుల లాంటి వారని, వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నేషన్ ఫస్ట్, పార్టీ సెకండ్, సెల్ఫ్ లాస్ట్ అనే ధోరణిలో ముందుకు వెళ్తానని, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా దాన్ని తీర్చే విధంగా ఒక వ్యవస్థను తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నానని చెప్పారు. అనంతరం మాట్లాడిన బీజేపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస్‌రావు జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తిగారికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు దక్కడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. బొద్దులూరి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర పదాధికారుల లిస్ట్‌లో గత కొన్నేళ్లుగా ప్రకాశం జిల్లా పేరే కనిపించలేదని, అలాంటిది కల్యాణ్ చక్రవర్తి చేసిన సేవలను గుర్తించి ఈ సారి ప్రకాశం జిల్లాకి చోటు దక్కిందని కొనియాడారు. అనంతరం మాట్లాడిన ఇందిరా ప్రియదర్శిని కాలేజి కరస్పాండెంట్ సి.వి. రామకృష్ణ... కల్యాణ్ చక్రవర్తి ఆర్గనైజర్ అని, ఎడ్యుకేషనలిస్ట్ అని, ఆయన విజన్ చాలా గొప్పదని కొనియాడారు. కల్యాణ్ చక్రవర్తికి ఇలాంటి పదవి రావడం చాలా ఆనందంగా ఉందని, ఆయన కచ్చితంగా దాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తారనే నమ్మకం ఉందని చెప్పారు. ఈ సన్మానంలో సంతనూతలపాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ధారా సాంబయ్య, ప్రకాశం జిల్లా ఇంఛార్జ్ రవిశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు డాక్టర్ జే.వి. నారాయణ, అశోక్‌రెడ్డి, అమర సింహం, నాయ కులు తోగంటి శ్రీనివాసరావు, యోగయ్య యాదవ్, బోడపాటి బ్రహ్మయ్య, మడిపాకుల శ్రీనివాసరావు, కాపూరి వాసు, జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ఇంఛార్జ్ లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సూర్య కల్యాణ్ చక్రవర్తికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించారు.

## సీమంత వేడుకలలో సత్య



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్ర మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ శుక్రవారం పట్టణంలోని సాయి శ్రీనివాస కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన మూలగుంటపాడుకు చెందిన దొడ్డ మహిధర్ రెడ్డి సతీమణి మాధవి శ్రీమంత వేడుకలకు హాజరయ్యారు. వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి సన్నె బోయిన మాలకొండయ్య, ఒంగోలు పార్లమెంట్ లీగల్సెల్ అధ్యక్షులు సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, నాయకులు కోనపురెడ్డి సుబ్బారావు, బింగినపల్లి నీటి సంఘం అధ్యక్షులు పూడి రోసిరెడ్డి, గుదే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్ర వారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవ స్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్ర మాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీగిరి దేవ స్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణా రావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీకుమారి తదితరులు పర్యవేక్షించారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**పోయినవి**

మా క్లయింట్ చేబ్రోలు మండ లం, చేకూరు గ్రామానికి చెందిన దోసపాటి నరసింహారావు తండ్రి నాగమల్లేశ్వరరావుకు సంబంధిం చిన దస్తావేజు (3578/2018), మరియు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకాలు బ్యాంకు పని నిమిత్తం చేబ్రోలు వెళ్లే క్రమంలో నా క్లయింట్‌కు సంబంధించిన దస్తావేజు తదితరములు పోయినవి. ఇవి దొరికిన వారు 93906 10291, 77806 58437 నెంబర్లకు ఫోన్ చేసి సహకరించగలరు.

ఇట్లు,
షేరు శ్రీనివాసరావు
అడ్వకేట్, నోటరీ.

# సంజీవరాయునిపేట సొసైటీ బ్యాంక్ చైర్మన్‌గా రామసుబ్బయ్య

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సంజీవరాయని పేట సొసైటీ బ్యాంకు చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గడికోట మాజీ సర్పంచ్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య పదవీ బాధ్యతలు చేపట్టారు. సొసైటీ బ్యాంక్ మెంబర్‌గా సంగన ప్రతాప్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు, టిడిపి నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారికి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి సోదరులు సొసైటీ బ్యాంక్ చైర్మన్‌గా పదవీ స్వీకరణ చేసిన రామ సుబ్బయ్య మాట్లాడుతూ తనను గుర్తించి తనకు ఈ



అవకాశం కల్పించిన, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం టిడిపి నాయకులు కృష్ణ కిషోర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని మండలంలో టిడిపి సీనియర్ నాయకుడు రామసుబ్బయ్యకి సొసైటీ బ్యాంక్ చైర్మన్ పదవి రావటం అందుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జెడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్, గిద్దలూరు సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మండల బీసీ నాయకులు నంది శ్రీను, ముండ్లపాడు సర్పంచ్ కడియం శేషగిరి, మాజీ సర్పంచ్ గోపాల కృష్ణ, మందగిరి రంగస్వామి, కొందూరి నరసింహులు, మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరికి దిక్సూచి ఉపాధ్యాయులే

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరికి తల్లిదండ్రుల తరువాత మేధస్సును పంచేది, బావితరాలకు దిక్సూచిగా వ్యవహరించేది ఉపాధ్యాయుడు మాత్రమేనని హైవెండ్ హైస్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ బొద్దు సాయి మహేంద్రబాబు అన్నారు. కర్లపాలెం హైవెండ్ హైస్కూల్ లో గురుపూజోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హైవెండ్ లోని ఉపాధ్యాయులను దుశ్శాలువా పులజల్లులతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులకు జ్ఞాపికలు, స్వీట్స్ ,పండ్లను అందచేశారు. గురు పుజులు వం సందర్భంగా కుర్చీలాట,తాడు లాగుడు పందెం పోటీలను ఉపాధ్యాయులకు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంను చైర్మెన్ ఉదయచంద్రరావు, డైరెక్టర్లు వెంకటజ్యోతి, చాందిని,ఆంజనేయ ప్రసాద్ లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫీ,జరీనా, షర్మిల, అనూష,సుమలత,వినీత,రజియా ,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## గది నిర్మాణానికి శంకుస్థాపన

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఎన్నో దశాబ్దాలుగా నిరాదరణకు గురైన మండలంలోని బిచ్ రోడ్డు నందు గల తోటవారి సత్రం భూమి నందు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సంబశివరావు దివ్య ఆశీస్సులతో పురుషోత్తమ పట్టణం వాస్తవ్యుల సహాయ సహకారాలతో సోపిరాల గ్రామ పెద్దల ఆశీస్సులతో కూటమి నాయకులు మరియు దేవదాయ శాఖ అధికారుల అధ్వర్యంలో ఐదు లక్షల నిధులతో శుక్రవారం గది నిర్మాణానికి మండల టిడిపి అధ్యక్షుడు పోద వీరయ్య, పెద్దలు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో మినీ శెట్టి శ్రీనివాసరావు, మండల తెదేపా అధ్యక్షుడు పోద వీరయ్య, పురుషోత్తమ పట్టణ గ్రామస్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం గ్రామంలోని ముస్లిం సోదరులు శుక్రవారం అత్యంత ఘనంగా వేడుకలను నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మిలాద్-ఉన్-నబీ పండుగను ఘనంగా జరుపుతూ గ్రామంలోని పలు వీధుల గుండా జెండాలతో ఊరేగింపు (జులుస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముబారక్ మస్జిద్ ఇమామ్ మౌలానా అల్లా ఉద్దీన్ రజ్వీ మాట్లాడుతూ విశ్వ గురువు, మహా ప్రవక్త హజరత్ మహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం వారి జన్మదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు నిర్వహించుకుంటారని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త విశిష్టతను, మానవ జీవన గమనంలో ప్రతి అడుగును సంస్కరించిన మహనీయులని, శాంతి స్థాపన వైపు నడిపించిన



గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఇతరులు ప్రేమ, శాంతి భావం కలిగి ఉండాలని ఆయన తెలిపారన్నారు. ఆయన జీవన విధానం ప్రపంచానికే ఆదర్శమన్నారు. కార్యక్రమంలో సుబాని మష్ కూరి, షఫి వుల్లా, అన్వర్ బేగ్, ఫకరహమద్, రహంతుల్లా, రఫీ, మౌలానా బెగ్ మాబుజాని, ముతవల్లి సయ్యద్ జునైద్, హనిఫ్ సాబ్, మాబుజాని ఎక్స్ వార్డ్ నెంబర్ సుభాని పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యేపై వాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, టీడీపీ అధికార ప్రతినిధి మహేంద్రనాథ్‌లపై అసభ్య పదజాలంతో అనుచిత వాఖ్యలు చేసిన నాగార్జునరెడ్డిపై చర్యలు తీసుకోవాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని అన్నారు. శుక్రవారం చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ సుబ్బారావుకు జిలాని ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ చీరాలను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న బడుగు బలహీన శాసనసభ్యులపై ఇటువంటి వాఖ్యలు చేయడం దారుణమైన చర్య అని అన్నారు. వాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అబ్దుల్ ఖాదర్, ఇబ్రహీం, చిరంజీవి, యోహాను, బాజీ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: దేవరాజు గట్టులో గల ఎన్ఎస్ వ్యవసాయ కళాశాల, ఎన్ఎస్ ఉద్యాన కళాశాల, ఫార్మసీ కళాశాల నందు ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్వి ఎస్ కే రెడ్డి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడిగా విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడంతో పాటు భారతదేశానికి కూడా ఎనలేని సేవలు అందించారని, మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా ఈ దేశానికి సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.



## మానవ విజ్ఞానానికి మార్గదర్శి గురువే

**– మున్సిపల్ చైర్మన్ మించాల**

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 63వ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న, భారతీయ తత్వవేత్త, విద్యావేత్త, రాజనీతిజ్ఞుడు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మునిసిపల్ చైర్మన్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ మైసూరు విశ్వ విద్యాలయంలో తత్వశాస్త్ర ప్రొఫెసర్‌గా నియమితులై ఆంధ్రా, కలకత్తా, బెనారస్ విశ్వ విద్యాలయంలలో వైస్ చాన్సలర్‌గా చేసిన మహనీయుడు అని కొని యాడారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులుపోలుదాసు రామకృష్ణ ఆధ్వర్యంలో12 మంది గురువులను సన్మానించారు. కార్యక్రమంలో చారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, వలివేటి మురళీకృష్ణ, డి.వి.సురేష్, గుద్దంటి రమేష్, బి.సాల్మన్, చుక్కా శ్రీనివాసరావు, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, బాల వెంకటేశ్వర్‌రావు, డా.పి.శివాంజనేయ ప్రసాద్, నాగ వీరభద్రాచారి, ముప్పల సాంబశివరావు, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ వర్క్ షాప్

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్‌లో గత 3 రోజులుగా సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్వహిస్తున్న వర్క్ షాప్ విజయవంతంగా ముగిసిందని కళాశాల సెక్రటరీ వనవా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్‌పై నిర్వహించిన మూడు రోజుల వర్క్ షాప్ కు నిక్మర్ యూనివర్సిటీ, హైదరాబాద్ నుండి హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, ప్రొఫెసర్ బి.మహేష్ బాబు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ,




బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్‌పై విద్యార్థులకు ఆయన అందించిన సమాచారం ఎంతగానో ఉపయోగకరమని తెలిపారు. నిర్మాణంలో కాలమ్స్, బీమ్ డిజైన్లు అతి తక్కువ ఖర్చుల్లో దృఢంగా ఎలా నిర్మించవచ్చు అనే వాటిపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా ఎం.ప్రవీణ్ వ్యవహరించారు. కళాశాలలోని పలువురు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కెటిసి స్టడీ సర్కిల్‌లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: కెటిసి స్టడీ సర్కిల్‌లో టీచర్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు గురువుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేస్తూ పాటలు, నాటికలు, ప్రసంగాలు నిర్వహించారు. గురువు సమాజానికి మార్గదర్శకుడు అనే సందేశాన్ని ప్రతిధ్వనింపజేశారు. ఈ కార్యక్రమంలో కెటిసి స్టడీ సర్కిల్ చైర్మన్ డా.కెటిసి పాపారాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని విద్యతో పాటు విలువలు నేర్పించడం గురువుల అసలైన కర్తవ్యమని అన్నారు. డైరెక్టర్ కె.ఆదినారాయణ మాట్లాడుతూ విద్యార్థులు గురువులను గౌరవించి, వారి మార్గదర్శకత్వంలో కష్టపడి చదవాలని సూచించారు. టీచర్ శ్రావణి మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా విద్యార్థుల విజయమే మాకు గర్వకారణం అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.



## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఉలవపాడు రిజర్వు కాలనీలో మజ్జీద్ ఎ రజాలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ముస్లిం సోదరులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మసీదుల్లో ఖురాన్ పఠనాలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు.



## పీడిసిఏ చైర్‌పర్సన్‌కు సన్మానం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని సంతరావూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్‌పర్సన్‌గా యార్లగడ్డ లక్ష్మీ ఎన్నకైన సందర్భంగా శుక్రవారం సంతరావు నందు గ్రామ పెద్దలు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ లక్ష్మీకి పూలమాలలు అందించి శాలువాతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు, గ్రామస్తులు ఆమెను అభినందించారు. ఇ కార్యక్రమంలో కూటమి నాయకులు, సంతరావూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.






# గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

## చింతపూడు పంచాయతీలో రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు

## డ్రైనేజీ కాలువలు ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి, మౌళిక వసతులు కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చింతపూడు పంచాయతీ కోమటిగుంట్ల, సి.నాగులవరం గ్రామా ల్లో 60లక్షల రూపాయల నిధులతో నిర్మించిన డ్రైనేజీ కాలువలు, ఇతర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం డ్రైనేజీ కాలువలు నాణ్యతను అదేవిధంగా చెత్తాచెదారం లేకుండా మురుగు నీరుకు సంభందించి మోడల్ ఇంకుడుగుంతను పరిశీలించి డ్రైనేజీ కాలువల నీరు ఇంకిపోవడానికి నిర్మించిన ఇంకుడుగుంత కాలువల నిర్మాణం పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలని సూచించారు. అనంతరం చింతపూడు గ్రామంలో టిడిపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు అందులో భాగంగా గ్రామాల అభివృద్ధికి ప్రజలకు అవసరమైన మౌళికవసతులుకు అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధిచేసి దేశానికి అభివృద్ధి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా రాష్ట్రప్రభుత్వం నిలిచినట్లు అన్నారు. అదేవిధంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతిహామీని అమలుచేసి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని చింతపూడు పంచా యతీ అభివృద్ధికి గతంలో ఇచ్చిన హామీమేరకు 60లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి డ్రైనేజీ కాలు వలు ఇతర అభివృద్ధి పనులు చేసినట్లు అదేవిధంగా గ్రామానికి స్వంత ఖర్చుతో జివిఆర్ ట్రస్టు ద్వారా గ్రామాభివృద్ధికి కృషిచేస్తున్న గుంటిమడుగు శ్రీని వాసవర్మను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు రానున్న రోజుల్లో చింతపూడు పంచాయతీకి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, జివిఆర్ ట్రస్టు చైర్మన్ గుంటిమడుగు శ్రీనివాసవర్మ, జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి, మండల సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, సర్పంచులు ముప్పాళ్ల సరోజనమ్మ వసంతరాజు, శ్రీరాంపద్మావతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మోహనరావు, నాయకులు యన్.సి.మాలకొండయ్య, టి.పి.అల్లూరయ్య, జె.లక్ష్మీదేవి, బొబ్బూరి రమేష్, పునుగుపాటి రవికుమార్, ఏ.రామకృష్ణంరాజు, బి.వెంకటాద్రి, పసుపులేటి గురుకృష్ణ, పాములపాటి నరసయ్య, దాసరి మల్లికార్జున, కోనంగి వెంకటకొండయ్య, పోకల మాల్యాద్రి, జి.చెన్నయ్య, డి.తిరపతయ్య, యస్.పి.నాయుడు, మన్నేపల్లి కార్తీక్ నాయుడు, తోట చిన్నా, ఆర్.వి, సయ్యద్ దౌలత్ బాషా, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, డి.మోహనరెడ్డి, చావా చంద్రశేఖర్, నాయుడు నారాయణ, ముప్పాళ్ల మిల్లు శ్రీను,జి.శ్రీనివాసరాజు, యం.విక్రంరాజు, బండారు వెంకటరామయ్య, అమడసాని చినకేశవరెడ్డి, షేక్ రజ్జాబ్, దర్శి కృష్ణయ్య, డి.ఆదినారాయణ, ఓం శివయ్య, టివి సుబ్బారెడ్డి, మహబూబ్ బాషా, రష్యా నారాయణ, ఇండ్ల శ్రీను, నాగరాజు, మోహనరావు, ఫరూక్, మున్నా, సూరి, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఒంగోలు వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ వెంకట్రావుకు అభినందనలు వెల్లువ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నామినేట్ అయిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, శివపురం గ్రామ మాజీ సర్పంచ్ రాచగొర్ల వెంకట్రావును ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ ముస్లిం నాయకులు శుక్రవారం భాగ్యనగర్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు వెంకట్రావును దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పఠాన్ హనీఫ్ ఖాన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నిబద్ధతగా, నిజాయితీగా పార్టీ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషిచేసిన వెంకట్రావుకు చేశారని అన్నారు.ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వెంకట్రావు పేరునుఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు సిఫార్సు చేయటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సిలార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ మస్తాన్ (బాబా), షేక్ ఖాసిం, షేక్ ఖాజా మస్తాన్, షేక్ గఫూర్, షేక్ కాలేషా, షేక్ కరీముల్లా, సయ్యద్ కరీముల్లా, అబ్దుల్లా, షేక్ అఫ్జల్, షేక్ సుభాని, షేక్ ఆలీ, షేక్ ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా యాదవ జేఏసీ అభినందనలు...**

ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమితులైన రాచగర్ల వెంకట్రావ్‌ని వారి నివాసంలో జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియం శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్‌లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వెంకట్రావ్ భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు పొంది యాదవ సామాజికవర్గానికి చేయూతగా ఉండాలని వీరువురూ ఆకాంక్షించారు.

# ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా ఎం.శ్రీదేవికి ఘన సత్కారం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో జిల్లాలో ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎం. శ్రీదేవిని ఎంపిక చేశారు. సెప్టెంబర్ ఐదు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని, స్పందన హాల్లో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. కిరణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ డిఆర్‌ఓ చిన్న ఓబులేసు ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికైన ఎం.శ్రీదేవిని శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. రెండు సంవత్సరాల పాటు, ఎఫ్ఎసి ప్రధానోపాధ్యాయులుగా కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేశారు. ఆ కాలంలో పాఠశాలలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు సహకారం తన సొంత నిధులతో పాఠశాలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించినందుకు ఆమె చేసిన సేవలు గుర్తించి జిల్లా విద్యాశాఖ ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగింది. ప్రస్తుతం ఆమె పదోన్నతిపై బేస్తవారిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. ఆమెను మార్కాపురం డిప్యూటీ డీఈవో శ్రీనివాసులు రెడ్డి తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

## ఉత్తమ ఉపాధ్యాయురాలు అనసూయను అభినందించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి,మేజర్‌న్యూస్: జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్రని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలం, రాజంపల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న బోడపాటి అనసూయ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాయలుగా ఎంపికైంది. ఎంపికైన బోడపాటి అనసూయకి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శాలువాతో సత్కరించి, అభినందించారు. విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. విద్యార్థులు, ప్రజల దృష్టిలో ఆదర్శ ఉపాధ్యాయురాలుగా బోడపాటి అనసూయ నిలిచారని డాక్టర్ లక్ష్మీ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై ఉక్కుపాదం

## ఒంగోలు రైల్వే స్టేషన్, రైళ్లలో పోలీసులు విస్తృత తనిఖీలు

## రైలులో సుమారు 11 కిలోల గంజాయి స్వాధీనం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాలతో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బంది, మాదకద్రవ్యాలను గుర్తించే డాగ్ స్క్వాడ్‌తో కలిసి పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులు, ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు. పూరి నుండి తిరుపతి ఎక్స్ప్రెస్‌లో ప్రకాశం జిల్లా పోలీస్‌లు తనిఖీలు చేపట్టగా ఒంగోలు నుండి సింగరాయకొండ మధ్యలో 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని, ఇద్దరు వ్యక్తులు 1. ప్రేమ్‌చంద్, 46 సంవత్సరాలు, వడపళని, చెన్నై, 2. మనీష్, 36 సంవత్సరాలు, సౌకార్‌పేట్, చెన్నై అదుపులోకి తీసుకున్నారు. అదే ట్రైన్ లో మరొక బోగీలో 1 కేజీ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురు అనుమానితుల వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం జిఆర్పి పోలీసులకు అప్పగించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 91211 02266కు తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్సైలు శ్రీకాంత్, ఆంజనేయులు, చెంచయ్య, ఆర్పీఎఫ్, జీఆర్పీ ఎస్సై మధుసూదన్ రావు, అధికారులు, ఈగిల్ టీం, సిబ్బంది పాల్గొన్నారు. ఈ తనిఖీలలో గంజాయిని పట్టుకున్న అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# సెప్టెంబర్ 5 పర్వదినం.. సర్వేపల్లిని స్మరించుకుందాం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సెప్టెంబర్ 5 గురుపూజోత్సవం పర్వదినాన స్ఫూరణకు వచ్చే వారిలో సర్వేపల్లి డా.రాధాకృష్ణన్ ఒకరు.వీరు 1962 నుండి 1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు. అతను గతంలో 1952 నుండి 1962 వరకు భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా పనిచేశాడు.అతను 1949 నుండి 1952 వరకు సోవియట్ యూనియన్‌లో భారతదేశానికి రెండవ రాయబారిగా ఉన్నాడు. ఆయన 1939 నుండి 1948 వరకు బనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి నాల్గవ వైస్-ఛాన్సలర్‌గా, 1931 నుండి 1936 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రెండవ వైస్-ఛాన్సలర్‌గా కూడా ఉన్నారు. రాధాకృష్ణన్ తులనాత్మక మతం, తత్వశాస్త్రం యొక్క 20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన, విశిష్టమైన, పండితుల లో ఒకరిగా పరిగణించ బడ్డాడు. అతను కలకత్తా విశ్వవిద్యాలయంలో కింగ్ జార్జ్ వి చైర్ ఆఫ్ మెంటల్ అండ్ మోరల్ సైన్స్‌లో 1921 నుండి 1932 వరకు,ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని స్పాల్డింగ్ చైర్ ఆఫ్ ఈస్టర్న్ రెలిజియన్ అండ్ ఎథిక్స్‌కు1936 నుండి 1952 వరకు తన సేవలనందించారు.భారతీయ తాత్వికచింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టారని ప్రతీతి. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి,తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశపు అత్యంత క్లిష్టకాలంలో (చైనా,పాకిస్తాన్‌తో యుద్ధ సమయం)ప్రధానులకు మార్గనిర్దేశంగా ఉన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు


గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అకాడమిక్ డైరెక్టర్ ఎం.కృష్ణ, యోగేంద్ర హాజరవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయ దినోత్సవం గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. అలాగే అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ, ముఖ్య అతిథులు యోగేంద్ర విద్యార్థులకు ఉపాధ్యాయ దినోత్సవం గొప్పతనం గురించి చాలా చక్కగా వివరించారు. అకాడ మిక్ డైరెక్టర్ కృష్ణ ముఖ్య అతిధులు యోగేంద్ర పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి వెంకటలక్ష్మి, పర్వీన్, శైలజ, రవికుమార్, రాధిక, శివకుమారి, రేఖ, మాధవి, మంజు, అంజలి, రషీదా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రు లు పాల్గొన్నారు.



## కల్యాణవేదికపై అంతస్తుకు శంకుస్థాపన

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలోని అద్దేపల్లి శ్రీరామ నామ క్షేత్రం ఆవరణలో నిర్మించిన కల్యాణవేదిక పై భాగాన రెండవ అంతస్తు నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన నిర్వహించారు.రామనామ క్షేత్రం కమిటీ అధ్యక్షులు కొన్నిపాటి భాస్కరరావు చే శంకుస్థాపన జరిగింది.ప్రముఖ వాస్తు సిద్ధాంతి వంగర చలమయ్య సిద్ధాంతి నేతృత్వంతో పూజలు శాస్త్రుక్తంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో కాగిత దుర్గాప్రసాద్,కాగిత మారుతి కుమార్,కాగిత ఆంజనేయులు,కొన్ని పాటి లోకానంద్,కొన్నిపాటి సత్యనారాయణ,పోనుగుపాటి శివ నాగలక్ష్మి పలువురు భక్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకుని భట్టిప్రోలు మండలంలోని ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భట్టిప్రో లు,అద్దేపల్లి, వెల్లటూరు,పల్లికోన,వేమవరం తదితర గ్రామాలలోని మసీదుల వద్ద ముస్లిం సోదరులు ఉదయం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ముస్లిం సోదరులు, హిందువులు,క్రైస్తవ సోదరులు ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలియపరచుకుని మతసామరస్యానికి ఆదర్శంగా నిలిచారు.



## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పి కె ఆర్ జూనియర్ కళాశాల ఆక్స్‌ఫర్డ్ అకాడమీ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర, శివపార్వతి దంపతులు, ఎం వి ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ లకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, వాసవి క్లబ్ నాయకులు పూలమాలలు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ ట్యూషన్స్ నరసింహారావు,వాసవి క్లబ్ నాయకులు కూనం లక్ష్మయ్య, అమరా కృష్ణ,చంద్రశేఖర్, రామకృష్ణారావు,భూమా వాసు ,తునుగుంట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 20న అంగన్వాడీ యూనియన్ మహాసభలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ ఈ నెల 20, 21వ తారీఖున ఒంగోలులో అంగన్వాడి యూనియన్ 11వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభలకు రాష్ట్రంలోని 2056 ప్రాజెక్టుల నుంచి ప్రాజెక్ట్ నాయకత్వం సెక్టార్ నాయకత్వం రాష్ట్ర నాయకత్వం, ఆలిండియా జనరల్ సెక్రటరీ ఏఆర్ సింధు, ఆలిండియా అధ్యక్షులు ఉషారాణి హాజరవుతారు. ఈ మహాసభలలో అంగన్వాడీల గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించడానికి ఈ 11వ రాష్ట్ర మహాసభ వేదిక కానుంది .అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ అంగన్వాడీ కేంద్రాలలోని ఉండేలాగా ప్రభుత్వం చట్టం చేయాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి అంగన్వాడీ నాయకులతో రెడ్ రషల్ కమిటీ జరిపించాలని, ప్రీస్కూల్ సక్రమంగా జరిగేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి గిద్దలూరు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు మున్నా స్వర్ణకుమారి, విజయ, సరస్వతి, రమణమ్మ, బాలమ్మ, సుజాత మొదలగు కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు.

## ఘనంగా 'మిలాద్ ఉన్ నబి' వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పర్వదినం సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు, టీడీపీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి , పట్టణ మైనార్టీ నాయకులతో కలిసి వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారికి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఇస్లాం ధర్మ పరిరక్షణ కోసం అల్లా నియమించిన చివరి ప్రవక్త 'మహమ్మద్' జన్మదినం సందర్భంగా ఆ దివ్యచరితుడు బోధించిన ప్రేమ, ధాతృత్వం, కరుణ, ధార్మిక చింతన, సమైక్యత భావనతో శాంతియుత సమాజం పునరంకితం అవుదామని నియోజ కవర్గ ప్రజలందరికి 'మిలాద్ ఉన్ నబి' శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ పెద్ద మస్తాన్, 18వ వార్డు కౌన్సిలర్ షేక్ షేక్షావలి, దూదేకుల నాయబ్ ఖాజా, పట్టణ కౌన్సిలర్లు బిల్లా రమేష్, లోక్కు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యతరహా పత్రికల సమస్యల్ని ప్రభుత్వం తీర్చాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: చిన్న, మధ్యతరహా పత్రికల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రభుత్వాలు నెరవేర్చాలని సంఘం జాతీయ అధ్యక్షులు కేశవ దత్ చందోల అన్నారు. శింగరకొండ దామచర్ల ఆంజనేయులు-సక్కుబాయమ్మ అతిథిగృహం వద్ద శుక్రవారం మధ్యాహ్నం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు సందిరెడ్డి కొండల రావు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా చందోలు మాట్లాడుతూ తపాలా ఎదుర్కొంటున్న జీఎస్టీ తగ్గింపు తదితర అంశాల గురించి శనివారం జరిగే సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. జాతీయ ప్రధాన కార్యదర్శి శంకర్ కటారియా మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం అంటే ఇదే అన్నారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు. వెంకటరెడ్డి తదితరులు మాట్లాడారు. శని, ఆదివారాల్లో జరిగే సమావేశానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మాజీమంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి హాజరవుతారని కొండలరావు వివరించారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

పామూరు, మేజర్‌న్యూస్: మండల అభివృద్ధికి సంబంధించిన ప్రధాన అంశాలపై చర్చించే దుకు పామూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు ఉదయం జరుగుతుందని ఎంపీడీవో బ్రహ్మయ్య ప్రకటించారు. ఉదయం 10.30 గంటలకు మండల ఎంపీపీ గంగసాని లక్ష్మీ అధ్యక్షతన ఈ సమావేశం ప్రారంభం కానుందన్నారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, అలాగే పలు శాఖల ప్రభుత్వ అధికారులు హాజరుకావాలన్నారు. ప్రతి శాఖాధికారి తన శాఖకు సంబ ంధించిన సమగ్ర సమాచారం అములు వివరాలతో సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.




## ఆవులను గోశాలకు తరలింపు

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని రోడ్ల మీదకు ఆవులను యజమానులు వదలకుండా ఇళ్ల వద్దనే ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె సాంబశివరావు తెలిపారు.శుక్రవారం పట్టణంలో రోడ్ల మీద తిరుగుతూ ప్రజలకు, ట్రాఫిక్ కు అంతరాయం కలగచేస్తూ యాక్సిడెంట్ లకు గురిచేస్తున్న ఆవులను మునిసిపల్ అధికారులు పట్టించి తెనాలి, గుంటూరులలోని గోశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్ మీద ఆవు కనిపిస్తే, వెంటనే పట్టించి గోశాలకు తరలించటం జరుగుతుందని తెలియచేశారు. సానిటరీ ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు తన సిబ్బందితో మార్కెట్ ఏరియా, బస్టాండ్ ఏరియా, శంకర్ విలాస్ ఏరియా, రింగ్ రోడ్ ఏరియాలలో రోడ్ల మీద తిరిగే ఆవులను ఉదయం 5 గం.ల నుండి తోలుకుని ఆంధ్రరత్న హైస్కూల్ గ్రౌండ్ లోనికి తరలించి అక్కడ లారీలోకి ఎక్కించి గోశాలకు పంపించారని తెలిపారు.



## 'నాగినేని'కి అభినందనలు తెలిపిన ఆర్యవైశ్యులు

అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన నాగినేని రామకృష్ణ ను అద్దంకి పట్టణంలోని ఆర్యవైశ్యులు అందరూ శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్ప గుచ్చం, శాలువాతో ఘనంగా సత్కరించారు. రామకృష్ణ ని కలిసిన వారిలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు,చుండూరు మురళి సుధాకర్ రావు, గార్లపాటి శ్రీనివాసరావు, గట్టుపల్లి రామారావు, దేసు పద్మేష్, చిన్ని హనుమా, శ్రీనివాసరావు, సత్యనారాయణ, కరిచేటి సుబ్బారావు, పొట్టి శివ, మామిడి రాంబాబు, చిన్ని వాసు, అయితా సత్యం తదితరులు ఉన్నారు.



## వినాయకుడిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం టౌన్ 5వ బ్లాక్ నందు హరిజనవాడ రామాలయం గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్‌సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు విద్యాసంస్థల్లో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయునిగా అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని నేటిసమాజం అభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని అదేవిధంగా అంకితభావంతో పనిచేస్తూ ఉన్నత విద్యావంతులను తీర్చిదిద్ది దేశాభివృద్ధిలో భాగస్వాములు చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్ లా కళాశాలలో ...




పెద్దారవీడు, మేజర్‌న్యూస్: దేవరాజు గట్టులో గల ఎన్‌ఎస్ లా కళాశాల నందు ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోనయ్య రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కోనయ్య మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఎందరో జీవితాల్లో ఒక ఉపాధ్యాయుడిగా వెలుగుని నింపారని అంతేకాకుండా భారతజాతి గర్వపడే విధంగా విదేశీ వ్యవహారాల్లో మన ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలిసే విధంగా ఆయన రాష్ట్రపతిగా ఉన్న కాలంలో దేశం గర్వపడే విధంగా పనిచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోనయ్య, కళాశాల ఏవో రమేష్ నాయక్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక




టంగుటూరు, మేజర్‌న్యూస్: వ్యవసాయ కార్మిక సంఘం టంగుటూరు ఏరియా (టంగుటూరు, జరుగుమల్లి, సింగరాయకొండ) మహా సభ టంగుటూరులో జరిగింది. ఈ సభలో దళిత పేటల్లో మౌలిక సదుపాయాలు కలిపించాలని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మెరుగ్గ అమలు చేయాలని, కూలీ పెంచాలని, భూమి పంచాలని తీర్మానం చేయటం జరిగింది. ఈ సందర్భంగా టంగుటూరు ఏరియా వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా గుడిపూడి అంకయ్య, కార్యదర్శిగా వేసుపోగు మోజెస్, ఉపాధ్యక్షులుగా గడ్డం సాల్మాన్, ఎమ్.యానాది, సహాయ కార్యదర్శిగా టీ.సుబ్బారావు, మరో పది మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వేయించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో వీధి కుక్కల పట్టివేత రెండవ రోజూ కొనసాగింది. శుక్రవారం కాశిరెడ్డి నగర్, దేవాంగ నగర్, మంగళమాన్యం, పాతూరు తదితర ప్రాంతాల్లో కుక్కలను పట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు ఖచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాక్సిన్ వేయించాలని కోరారు. ప్రజలు ఫిర్యాదు మేరకు చిన్న పిల్లలు, విద్యార్థులు వీధికుక్కల వలన ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రత్యేక టీమ్ ల ద్వారా కుక్కలను పట్టించి నల్లమల అడవులో వదిలేయనున్నట్లు తెలిపారు. ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవ ఆధ్వర్యంలో పట్టణంలోని కుక్కలను పట్టించడం జరిగిందని తెలిపారు. .

# విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: కనకపట్నం వద్ద గల పరిశుద్ధ ఫాతిమా మాత బాలుర వసతి గృహంలో మదర్ తెరిసా వర్ధంతి కార్యక్రమాన్ని మదర్ సేవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మదర్ థెరిసా చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మదర్ తెరిసా తన జీవితకాలమంతా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే కాలం చెల్లించారని అన్నారు. మదర్ తెరిసా వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి సేవలందించారని నిరుపేద విద్యార్థుల కోసం పలు సేవా సంస్థల ద్వారా అనేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థుల జీవితంలో పెను మార్పులు వచ్చే విధంగా సేవలందించారని కొనియాడారు. ఫాదర్ హృదయ రాజ్ మాట్లాడుతూ మదర్ తెరిసా సేవలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు కూడా ఎదుటి వారికి సేవ చేయాలనే దృక్పథంతో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం వసతి గృహంలోని విద్యార్థులకు మదర్ సేవ సమితి సభ్యుల సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశారు. హాస్టల్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఎన్.రసూల్, పసుపులేటి అరుణోధర్, కనిగిరి మున్సిపాలిటీ కో ఆప్షన్ నెంబర్ గూడూరి అబ్రహం లింకన్, ఆర్.ఎం.పి డాక్టర్ పచ్చవ వెంకట చంద్రశేఖర్ ,కనిగిరి నియోజకవర్గం బీసీ సంఘ ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, కనిగిరి బీసీ సంఘ అధ్యక్షులు ఏ.ఎం.సి మాజీ డైరెక్టర్ బొట్టు శీను, పల్లా మాలకొండయ్య, ఎల్.ఐ.సి చెరుకూరి వెంకటనారాయణ, నవ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 44 మంది రైతులకు విద్యుత్తు కనెక్షన్లు మంజూరు



బల్లికురవ, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో అద్దంకి నియోజకవర్గం బల్లికురవ మండలం కొమ్మినేనివారిపాలెం గ్రామంలో నూతనంగా 10 ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేసి 44 మంది రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్ మంజూరు చేయటం జరిగిందని బల్లికురవ విద్యుత్ ఏఈ శ్రీనివాసురావు తెలిపారు. గతంలో కొమ్మినేనివారిపాలెం గ్రామ రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్ ఎక్కువ మొత్తంలో అవసరం ఉన్నవని విద్యుత్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్ళటం జరిగింది. దానికి అనుగుణంగా మంత్రి విద్యుత్ శాఖ అధికారులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్ మొత్తం మంజూరు చేయవలసిందిగా ఆదేశించారు. రెండు నెలల వ్యవధిలో ఒకే విడతలో రైతులకు అవసరమగు 10 ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేసి విద్యుత్ శాఖ అధికారులు సులభతరంగ కనెక్షన్స్ ఇవ్వటమైనది. శుక్రవారం రైతుల సమక్షంలో ట్రాన్స్ఫార్మర్స్ ప్రారంభించటంతో గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి, విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేనివారిపాలెం గ్రామ రైతులు యెల్చూరి శ్రీనివాసరావు, కొమ్మాలపాటి రామారావు, కొమ్మినేని బాబురావు, కొమ్మినేని వీరయ్య, కొమ్మినేని శ్రీధర్, యెల్చూరి లక్ష్మి నారాయణ,యర్ర శ్రీరామయ్య, బొజ్జా బ్రహ్మయ్య, నూతి శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ అధికారులు నల్లూరి మస్తాన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అద్దంకి యం.సురేంద్ర బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మార్టూరు, బల్లికురవ సిబ్బంది పాల్గొన్నారు.



## హత్యకు గురైన గాలి బ్రహ్మయ్య మృతదేహాన్ని సందర్శించిన అన్నా

కంభం, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గం కంభం గవర్నమెంట్ హాస్పిటల్ నందు హత్యకు గురైన గాలి బ్రహ్మయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన గిద్దలూరు మాజి



శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయ స్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు మరపురానివి





పామూరు, మేజర్‌న్యూస్: దేశ భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. విద్యార్థుల జీవితానికి మార్గదర్శకులు గురువులు. వారి సేవలు ఎప్పటికీ మరువలేనివి అని అక్షర కళాశాల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్లో అక్షర కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావును శాలువాతో సత్కరించి గజమాలతో అలంకరించి కేక్ కట్ చేయించారు. సభా వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.ఉపాధ్యాయ దినోత్సవం కేవలం పండుగ కాదు గురువులకు కృతజ్ఞత తెలిపే రోజు. ప్రతి విద్యార్థి తన గురువుకు నమస్కరించాలి. విద్యా విలువలు బోధించి మానవత్వం నేర్పే ఉపాధ్యాయులు సమాజానికి వెలుగునిస్తారు అని కదిరి బాబు రంగారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కొల్లూరు మండలంలోని ముస్లింలు మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొల్లూరు జండా చెట్టు వద్ద మత పెద్దలు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముస్లింలతో పాటు హిందువుల సైతం పాల్గొని మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు.

## రాష్ట్ర బిజెపి బీసీ సెల్ కన్వీనర్‌ను సత్కరించిన నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల రాష్ట్రబిజెపి అధ్యక్షుడు వి.వి.యన్.మాధవ్ నాయకత్వంలో రాష్ట్ర బీజేపీ బీసీసెల్ కన్వీనర్‌గా జిల్లాకు చెందిన డాక్టర్ నిడమనూరి సూర్యకళ్యాణ్ చక్రవర్తిని ప్రకటించిన సందర్భంగా శుక్రవారం ఒంగోలులో విష్ణుప్రియ హాలునందు జరిగిన బిజెపి సమావేశాల సందర్భంగా కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య అధ్వర్యంలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం పలువురు నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో కేంద్రప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లి బిజెపి అభివృద్ధికి చేస్తున్న కృషిని నాయకులు వివరించారు.. ఈకార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు నాగులపాడు గొట్టిపాటి యూత్ వినాయక నిమజ్జనం

అద్దంకి మేజర్‌న్యూస్: మండలంలోని నాగులపాడు గొట్టిపాటి యూత్ ఆధ్వర్యంలో 20వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని శనివారం నిమజ్జనం జరుపుతున్నట్లు తెదేపా నేత కరి పరమేష్ తెలిపారు. ఉదయం 11 గంటలకు గ్రామంలో పూజాకార్యక్రమాలునిర్వహించి ఊరేగింపు ఉంటుందన్నారు. సాయంత్రం ఐదు గంటలకు అద్దంకి రాంనగర్ లో ప్రారంభమై పాత బస్టాండ్ బస్టాండ్ పోతరాజు గండి భవాని సెంటర్ మీదుగా ఊరేగింపు నిర్వహించి గుండ్లకమ్మ నదిలో నిమజ్జనం జరుపుతున్నట్లు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

సూర్య
www.suryaa.com
శనివారం
6 సెప్టెంబర్ 2025



# ఘనంగా రోటరీ క్లబ్ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: స్థానిక గౌతమ్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో రోటరీ క్లబ్ సెంట్రల్ వారు ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కొత్తపట్నం మండలాల్లో ఉపాధ్యాయుల సేవలను సర్వే చేయించి దాదా అనుగుణంగా ఉపాధ్యాయులను అవార్డులకు ఎంపిక చేసినట్లు రోటరీ క్లబ్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మెప్మా మాజీ డైరెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను మరింతగా సంస్కరించుకోవాల్సిన అవసరం ఉందని ఈ విషయంలో ప్రభుత్వాలు భాష పట్ల విద్యార్థుల అవగాహన పట్ల సరైన పద్ధతిలో ప్రణాళిక చేసి పాఠ్యపుస్తకాలను విద్యా వ్యవస్థలు సరిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. సూపర్ బజార్ ఎండి సురేంద్ర మాట్లాడుతూ రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను ఇటువంటి సేవా కార్యక్రమాలు బలు ప్రాంతాలలో పలు ప్రాంతాల్లో రోటరీ క్లబ్ నిర్వహిస్తోందని ఉపాధ్యాయులు వాటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్నూరు మారుతి జ్యోతి, వీరాంజనేయులు మేరీ జ్యోతి, ఝాన్సీ రాణి శేషు కుమారి తదితర ఉపాధ్యాయులను రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. గౌతమ్ స్కూల్ కరస్పాండెంట్ కొండయ్య రోటరీ క్లబ్ నిర్వాహకులు శ్రీనివాసులు లక్ష్మీనారాయణ నాగేశ్వరరావు శ్రీధర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక చీమకుర్తి పట్టణంలోని ఎస్.కె.ఆర్. బధిరుల ఆశ్రమ పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి డాక్టర్ జవహర్, నూనె.హేమసుందర్,చలువాది.రమేష్, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్. బి.జవహర్ మాట్లాడుతూ చెవిటి మూగ విద్యార్థులకు బోధించడం కష్టతరమైనది. అటువంటి విద్యార్థులకు విద్య నేర్పిస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను అభినందించారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో విశ్వసనీయత గొప్పదనంతో కూడుకున్నది. అటువంటి వృత్తి నీ ఎంచుకున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులను శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. విద్యార్థులందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. మహీధర్‌రెడ్డి వాళ్ళ పాప చి॥వాత్సల్య 10వ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు విద్యార్థిని విద్యార్థులందరికీ భోజనాలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెఆర్ బదిరుల ఆశ్రమ పాఠశాల కరస్పాండెంట్ అంజి రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక విశ్వనాథరంలోని ఎస్.వి.ఐ.టి కంప్యూటర్ ఇన్స్టిట్యూట్‌లో ఉపాధ్యాయ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు బద్దిగం వెంకటేశ్వర రెడ్డి, జక్కం రేణుక రెడ్డి లు సర్వపల్లి రాధాకృష్ణన్ గురించి వివరిస్తూ, ప్రస్తుత కృత్రిమ విజ్ఞానం అభివృద్ధి చెందినప్పటికి ఉపాధ్యాయని గొప్పతనము చెక్కుచెదర లేదన్నారు. ఏటువంటి రంగంలో అయినా రాణించాలంటే ఉపాధ్యాయని పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. భారీ ఎత్తున కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ముస్లిం విద్యార్థులకు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియచేశారు.

## మండలంలో గురుపూజోత్సవ వేడుకలు

సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలో సెప్టెంబర్ 5వ తేదీని పురస్కరించుకొని గురుపూజోత్సవం వేడుకలను ఘనంగా ఉపాధ్యాయులు విద్యార్థులు నిర్వహించారు ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ భారతదేశంలో అత్యున్నత పదవి రాష్ట్రపతి పదవి వరకు ఎదిగి సమాజం పట్ల తన దైన వృత్తి శైలిలో దేశానికి దిశ నిర్దేశం చేశారని భావి పౌరులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా వక్తలు ఆయన సేవలను కొనియాడారు మండలంలోని ఏల్చూరు కొమ్మాలపాడు కుందుర్రు మక్కెనవారిపాలెం సంతమాగులూరు తదితర పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.



## రూ 4 లక్షల సీఎం రిలీఫ్ అందించిన ఆనందబాబు

చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చుండూరు మండలం మోదుకూరు గ్రామానికి చెందిన నలుగురు, పెద్దగాదెలవర్రు గ్రామానికి చెందిన ఇద్దరు,చినగాదెలవర్రు, ఆలపాడు, వలివేరు, దుండిపాలెం గ్రామాలకు చెందిన నలుగురు అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలలో చికిత్సలు చేయిన్చుకున్నారు. చికిత్సల కోసం అయిన బిల్లులను వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం ఆర్ ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో మోదుకూరు గ్రామం కొలసాని వీరాంజనేయులుకు రూ 84,928లు మెడిద ఆనంద్‌కు రూ 66,713 లు,ఆళ్ల పద్మజ కు రూ 45,350లు, పటాలం పార్వతికి రూ 25,166లు పెద్దగాదెలవర్రు గ్రామంకు చెందిన బద్దెపూడి పోలయ్యకు రూ.30,786లు, కేశమనేని సీతమహాలక్ష్మి కి రూ 15,000లు చిన్నగాదెలవర్రు గ్రామంకు చెందిన కొనతాల శ్రీనివాసరావుకు రూ.23,420 లు,ఆలపాడు గ్రామంకు చెందిన చావాలి నజేష్ బాబుకు రూ 65,447 లు,వలివేరు గ్రామంకు చెందిన నూతలపాటి రాజుకు రూ.27,219 లు దుండిపాలెం గ్రామంకు చెందిన దుగ్గిరాల సునీత కురూ 23,920 లు మొత్తం రూ.4,07,949లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో మాజీ మంత్రి వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఆనందబాబు శుక్రవారం అందించారు.

## మృతుని కుటుంబానికి మానవతా ఆర్థిక సాయం



దర్శి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఏరియాలోని అంకాలమ్మ దేవాలయ సమీపాన, ఈ నెల రెండవ తేదీన 30 సంవత్సరాల కోటంశెట్టి శంకర్ గుండెపోటుతో మృతి చెందారు.దరిశి మానవత స్వచ్ఛంద సేవాసంస్థ తరపున వారి నివాసానికి వెళ్ళి, గుర్తు నీ కుటుంబానికి ఆత్మీయ సహకారానికి తోడుగా రూ.5వేల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా మానవత సంస్థ ప్రధాన కార్యదర్శి కపురం శ్రీనివాసరెడ్డి, దరిశి సంస్థ ప్రతినిధులు దేవతి వరప్రసాదరావు,చీదెళ్ళ బసవయ్య,దనిరెడ్డి వెంకటరెడ్డి, వాకా జనార్ధన్ రెడ్డి, గొర్రెపాటి వేణు, పి.రాజకేశవరెడ్డి, రోషారావు, సంగు కొండలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే సేవాగుణాన్ని అలవర్చుకోవాలి




పొదిలి, మేజర్‌న్యూస్: విద్యార్థులు విద్యార్థి దశ నుండే సేవా గుణాన్ని అలవర్చుకోవాలని వివేకానంద విద్యాసంస్థల గౌరవ సలహాదారుడు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పోలు శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో గురుపూజోత్సవం సందర్భంగా ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ భవనం శ్రీనివాసరెడ్డి,ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ కుమార్, ఇంచార్జ్ మహేష్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ యూనియన్ ఆర్టీసీ కార్మికుల సమావేశం




పొదిలి, మేజర్‌న్యూస్: ఎంప్లాయిస్ యూనియన్ ఆర్టీసీ కార్మికుల సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశానికి ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్షులు ఎండి బాజీ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ అధ్యక్షులు వాకా రమేష్ పాల్గొన్నారు. సమావేశంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కార్మికుల సమస్యల గురించి చర్చించారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ముల్లా షరీఫ్, ఓబులేసు, జే కాలేబు, భాష, రమేష్, వెంకట్రావు, షేక్ జిలాని, బాబా వలి, మీరా, సుబ్బారావు, మహిళా నాయకులు చంద్రకళ, పద్మ, విజయలక్ష్మి, పండరి, దరి యాబి, కాంతమ్మ, నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మరిల్లులో దోస్తీ ఫౌండేషన్ స్వీట్లు, పండ్లు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మిలాద్-ఉన్-నబీ జన్మదిన సందర్భంగా దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో బొమ్మరిల్లు అనాథ ఆశ్రమంలో పేద అనాథ పిల్లలకు స్వీట్స్, పండ్లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబ్ మాట్లాడుతూ హజ్రత్ మొహమ్మద్ ప్రవక్త ఆయన బోధించిన నిజాయితీ, కరుణ, సమానత్వం విలువలను మనమందరం ఆచరిస్తూ, ఆయన చూపిన మార్గం యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మరిల్లు నిర్వాహకులు షేక్ ఖాసీం, మారెళ్ల సుబ్బారావు, నత్తల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీతారాములయంలో శాస్త్రోక్తంగా సుదర్శన యాగం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం శ్రీ అన్నపూర్ణ థియేటర్ పక్కన నూతనముగా నిర్మించనున్న శ్రీ సీతారామాలయ ప్రాంగణము నందు నేడు ఉదయం 7:30 నిమిషముల ప్రారంభమైయే మహా సుదర్శన యాగము శ్రీ సీతారామలయ ధర్మకర్త మోటుమర్రి రామసుబ్బారావు, వలివేటి రామానుజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు, భక్తులు అందరూ మహా సుదర్శన యాగములో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకారించవలసిందిగా కోరారు.